ఆధునిక వ్యవసాయం, సాంకేతికతపై

3 నుంచి రాష్ట్రస్థాయి సదస్సు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్, చిత్తూరు

ఆధునిక వ్యవసాయం, సాంకేతికతలపై 3 నుండి 5వ తేదీ వరకు రాష్ట్రస్థాయి అగ్రిటెక్ సదస్సులు గుంటూరులోని లాంఫారంలో నిర్వహిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రెడ్డిరాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సులో దాదాపు 125 పైగా ప్రదర్శన స్టాల్స్, అతిథుల సందేశాలు రైతులు – పరిశ్రమల ప్రతినిధుల చర్చాగోష్ఠి, తదితర అంశాలపై ప్రసంగాలు ఉంటాయని, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు తదితర ప్రదర్శనలు నిర్వహిస్తారని, అంతేకాకుండా చిరుధాన్యాలతో తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచుతారని చిత్తూరు జిల్లా ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో డాక్టర్ రెడ్డిరాము తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రధాని మోడీ

కట్టుదిట్టమైన భద్రత నడుమ పర్యటన

ప్రజాశక్తి- తిరుమల

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుమలలో వేంకటేశ్వర స్వామిని షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం దర్శించుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన మోదీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రధాని కొద్దిసేపు ఆలయంలో గడిపారు. ఆ తర్వాత ఆలయ పండితుల నుంచి వేద ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈసందర్భంగా అర్చకులు మోడీకి అందజేశారు. శ్రీవారి ఆలయానికి వచ్చిన మోడీకి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మహాద్వారం దగ్గర ఘనస్వాగతం పలికారు. టీటీడీ చైర్మన్, ఈఓ ధర్మారెడ్డి శ్రీవారి పట్టువస్త్రంతో ప్రధానిని సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం, 2024 టీటీడీ క్యాలెండర్, డైరీలను టీటీడీ అధికారులు మోదీకి అందజేశారు. షెడ్యూల్ సమయం కంటే అర్ధగంట ముందే మోడీ శ్రీవారిని దర్శించుకొని అతిధిగహం చేరుకున్నారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ 2015, 2017, 2019లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఇప్పుడు నాలుగోసారి వచ్చారు.

రంగనాయకుల మండపంలో ఆలయ పండితుల నుంచి వేద ఆశీర్వాదాలు తీసుకుంటున్న ప్రధాని మోడీ

మోడీకి సాదర వీడ్కోలు..

తిరుమల, తిరుపతి పర్యటన అనంతరం తిరుగు పయనమైన ప్రధాని మోడీకి సాదర వీడ్కోలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి సాదర వీడ్కోలు పలికారు. తిరుపతి ఎయిర్‌పోర్టు నుంచి మోడీ ప్రత్యేక నావికాదళ విమానంలో బయలుదేరారు.

తిరుపతి విమానాశ్రయంలో వీడ్కోలు పలుకుతున్న రాష్ట్ర సిఎస్, డిజిపి, జిల్లా కలెక్టర్, ఎస్పీ

మోడీ కోసం ట్రాఫిక్ జామ్

తిరుపతి సిటీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన కోసం తిరుపతి పోలీసులు ప్రదర్శించి, సుమారు రెండున్నర గంటలకు పైగా నగరంలో ట్రాఫిక్‌ను స్తంభింప చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుమల శ్రీవారి దర్శనం నిమిత్తం, ఆదివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఈసందర్భంగా తిరుపతి నగరంలో సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు పోలీసులు ట్రాఫిక్కును స్తంభింప చేశారు. తిరిగి సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోవాల్సి ఉండగా, ఉదయం 7.45 గంటల నుంచి అలిపిరి కపుల్ తీర్థం, కొర్లగుంట రోడ్డు, లీలామహల్ జంక్షన్ ఎస్వి జూపార్క్ చెర్లోపల్లి రోడ్డు, రుయా హాస్పిటల్, తదితర ప్రాంతాలలో వాహనాలు వెళ్లలేకుండా, పోలీసుల అడ్డుకున్నారు. సుమారు 10.30గంటల కి ట్రాఫిక్‌ను వదలడంతో కిలోమీటర్ల మేర వాహనాలు స్తంభించాయి. ఉదయం 9 గంటలకు కాలేజీలు, స్కూల్స్‌కు వెళ్లాల్సిన విద్యార్థులు, విధులకు హాజరవుతున్న ఉద్యోగులు అవస్థలు పడ్డారు. అదే సమయంలో తిరుపతిలో జోరున వర్షం రావడంతో వాహనదారులు వర్షంలో తడుస్తూనే వేచి ఉండడం గమనార్హం.

శ్రీవారి ఆలయాన్ని రక్షించండి : రమణ దీక్షితులు

తిరుమల: తిరుమల క్షేత్రం హిందుయేతర ప్రభుత్వం కబంధహస్తాల్లో ఉందని శ్రీవారి ఆలయాన్ని రక్షించాలని ట్విట్టర్ వేదికగా ఏపీ ప్రభుత్వంపై ప్రధానమంత్రికి శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షుతులు ఫిర్యాదు చేశారు. క్రమపద్ధతిలో హిందూ దేవాలయాలను, పురాతన సంప్రదాయాలు, నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని అన్నారు. ఇంతకాలం హైందవ సనాతన ఆస్తిగా టీటీడీలో అంతర్భాగంగా ఉన్న ఆలయ సంపదను నామరూపాలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. దయచేసి తిరుమల క్షేత్రాన్ని రక్షించంచి వెంటనే తెలుగునెలపై హిందూ రాష్ట్రాన్ని స్థాపించాలని ట్విట్టర్‌లో కోరారు.

సేంద్రియ సాగు పద్ధతులు లాభదాయకం

ఆరోగ్యానికి శ్రేయస్కరమంటూ ముఖాముఖిలో తెలిపిన మహిళా రైతులు

ప్రజాశక్తి- చిత్తూరు, చిత్తూరు అర్బన్

రైతుసాధికార సంస్థ ఆధ్వర్యంలో విస్తృతంగా, సమర్థవంతంగా ప్రకృతి సూత్రాలకు అనుగుణంగా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంప్రదింపుల సమూహం శాస్త్రవేత్తల బృందం సభ్యులు నేడు సోమవారం గుడుపల్లి మండలంలోని గోకర్లపల్లి, సిగలపల్లి గ్రామాలలో, బంగారుపాళ్యం మండలంలోని కల్లూరిపల్లి గ్రామాలలో పర్యటించి సేంద్రియ సాగు పద్ధతులపై క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం రైతులతో ముఖాముఖి జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతుసాధికార సంస్థ 'ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) ప్రాజెక్టు పేరుతో అమలుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న నేపథ్యంలో లావోస్ పీడీఆర్, భారత్, కెన్యా, జింబాబ్వే, సెనెగల్, బుర్కినా ఫావో, ట్యునీషియా, పెరూ మొత్తం 8దేశాలకు చెందిన 60మందితో కూడిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు కలరు. ఈ పర్యటనలో భాగంగా బంగారుపాళ్యం మండలం కల్లూరుపల్లిలో మహిళా రైతులు ఉమా, అంబికా గాంధీ, రైతు జ్ఞానశేఖర్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో వేరుశనగ చిత్తూరు కంటెంజెన్సీ, మిశ్రమ పంటలు ఎ గ్రేడ్, అన్ని రకాల ఆకుకూరలు సాగు పద్ధతులను వివరించారు.

ముఖాముఖిలోభాగంగా..

మహిళా రైతు ఉమా మాట్లాడుతూ.. సేంద్రీయ సాగు ఎంతో లాభదాయకమని ఆరోగ్యకరమని తెలిపారు. రైతు జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తనకు గల 20 ఎకరాలలో సేంద్రియ సాగులో వరి, మామిడి, చెరకు, వేరుశనగ, మిల్లెట్స్ సాగు చేస్తున్నామని, ప్రజలు ప్రకృతి వ్యవసాయము ద్వారా పండించే పంటలను ప్రోత్సాహించాలన్నారు. రైతు గౌతమ్ మాట్లాడుతూ తాను సాఫ్ట్వేర్ ఉద్యోగం బెంగుళూరు చేస్తూ కల్లూరులో మాకు గల 6 ఎకరాలలో మామిడి, మిర్చి, వేరుశనగ, వరి పంటల సాగు చేస్తున్నానని, ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులపై అవగాహన పెంచాలని,ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ను అభివృద్ధి చేయాలని తెలిపారు. బృంద సభ్యులు మాట్లాడుతూ భూమితో మీకు ఉన్న అనుబంధం గొప్పదని, మీరు పండించే పంటలను ఎంతో ఇష్టంతో సాగు చేస్తున్నారని, ఇక్కడ చేస్తున్న సాగు పద్ధతులు మా దేశాలలో సాగు పద్ధతులు ను పాటించేలా చూస్తామని తెలిపారు. జిల్లాలో పర్యటించే బృందంలో విందాయ్ దిమోనియో, మారియా క్లాడియా క్రిప్టాన్, షాలిని రామిరెజ్, మాన్యువల్ నర్జస్, మారియా కరోలినా, వాటిజ్ రోజాస్, అలెజాంద్రా, అలెజాంద్రా వరగాస్ మాడ్రిడ్, కెవిన్ ఒన్యాంగో, సుదర్శన్ మలైయప్పన్, గోపాల్ కుమార్, సిల్వియా వ్యానిరా, తొరై జిగ్వేనా, మార్సెలాబెల్ట్రాన్, సిమోన్ సైగర్ రివాస్, అర్వెన్సెలీ, రాక్సా సోక్, అరిలియా మాంజెల్లా ఎన్జీవా, ఆరిలియా మాంజిల్లా ఎన్జీ వానదియా బెర్గామిని గుల్షన్ బోరాలు ఉంటారు. ఈ పర్యటనలో రైతు సాధికార సంస్థ సీఈఓ రామారావు, మోడల్ మండల్ తిమాటిక్ లీడ్ రాము, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ డిపిఎం జి.వాసు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

రైతులతో ముఖాముఖిలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

తప్పిన రైలు ప్రమాదం

- ప్రమాదాన్ని గుర్తించిన గ్యాంగ్‌మెన్
- మరమ్మతుల అనంతరం కొనసాగిన రాకపోకలు

పూతలపట్టు వద్ద రైలు పట్టాలు విరిగిన దృశ్యం

ప్రజాశక్తి- ఐరాల : రామేశ్వరం నుంచి తిరుపతికి వెళుతున్న రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరగకుండా రైల్వే ఉద్యోగి గ్యాంగ్‌మెన్ సుజిత్ రైలును ఆపి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాడు. చిత్తూరు నుంచి సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో తిరుపతికి వెళుతున్న రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ పి.కొత్తకోట రైలుమార్గంలో వెళుత్తుండగా అక్కడ విధులు నిర్వహిస్తున్న గ్యాంగ్‌మెన్ సుజిత్ రైలు పట్టా ఒకటి విరిగి ఉండడాన్ని గమనించి వెంటనే రెడ్ సిగ్నల్ ఇవ్వడంతో లోకో పైలెట్ (ట్రైన్‌డ్రైవర్) చాకచక్యంగా రైలును ఆపడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్యాంగ్‌మెన్ ప్రమాదాన్ని చూడకుండా ఉండి ఉటే పెద్దప్రమాదం జరిగి ఉండేది. వెంటనే పాకాల రైల్వేసిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి రైల్వేట్రాక్ మరమ్మతులు చేపట్టడంతో రామేశ్వరం రైలు ఆలస్యంగా వెళ్ళింది. ప్రమాద నుండి తప్పించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన గ్యాంగ్‌మెన్ సుజిత్‌ని రైల్వే ఉన్నతాధికారులు ప్రశంసించారు. రైల్వే ట్రాక్ మరమ్మతు చేసిన తరువాత యథాప్రకారం రైలు రాకపోకలు సాగాయి.

76వ రోజుకు చేరిన డెయిరీ కార్మికుల దీక్షలు

కలెక్టరేట్ ఎదుట కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ సహకార విజయ డెయిరీ కార్మికులు కలెక్టర్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 76వ రోజుకు చేరింది. 76 రోజులుగా తమ న్యాయమైన కోరిక సాధన కోసం రిలే దీక్షలు చేపడుతున్నా జిల్లా అధికార యంత్రంగం, రాజకీయ నేతలు పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోయారు. తమ సమస్యలు పరిష్కరించి వేతన బకాయిలు చెల్లించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామన కార్మిక సంఘం నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

'మానవ హక్కుల గురించి తెలుసుకోవాలి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాజ్యాంగం మనకు కొన్ని హక్కులు కల్పించిందని వాటిని తెలుసుకోవడం ద్వారా అన్యాయం జరిగే సందర్భాల్లో ప్రశ్నంచవచ్చని మానవ హక్కుల సంఘం జిల్లా నేతలు తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మనవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మార్కొండయ్య, రవిలు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో మనవ హక్కుల సంఘం నేతలు సమాజం కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మనకున్న హక్కులను తెలుసుకోవడం వల్ల అన్యాయం జరిగే సందర్భాల్లో ప్రశ్నించేతత్వం పెరుగుతుందన్నారు. సమావేశంలో నాయకులు మంజునాథ్, దామోదర్, రమేష్‌బాబు, రూపేష్‌రెడ్డి, దినకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఛార్జ్ మెమోలు ఉపసంహరించుకోవాలి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిన్నచిన్న కారణాలతో ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనంకు విఘాతం కలిగించే ఛార్జ్ మెమోలను తక్షణం ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు జిల్లా కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం సోమశేఖర నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థిక నేరాలు చేసేవారికి విధించే శిక్షలు ప్రయోగిస్తూ, ఆర్థిక ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోకుండా, పాఠశాలలో ఏ పొరపాటు జరిగినా ఉపాధ్యాయులనే బాధ్యత చేయడం తగదని అన్నారు. విద్యార్థులకు చదువు రాకపోవడానికి కారణాలు విశ్లేషణ చేయకుండా, పాఠశాలలపై దాడి చేయడం తగదని, ప్రభుత్వం విద్యారంగం అభివద్ధికి మీ పర్యవేక్షణ ఉపయోగపడుతుందా లేక ప్రభుత్వ విద్యారంగం బలహీనపడటానికి దోహదపడుతుందో లేదో విశ్లేషణ చేసుకోవాలని హితవు పలికారు. అత్యంత ప్రతిభతో ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయ్యారు తప్ప ఎవరి దాయాదాక్షణ్యం మీద ఆధారపడి ఉద్యోగం సంపాదించుకోలేదని ఉపాధ్యాయులను విమర్శలు చేసేవారు గ్రహించాలని కోరారు. విద్యార్థికి చదువు చెప్పడానికి నియామకం చేయబడ్డ ఉపాధ్యాయులను బోధనేతర పనులకు మాత్రమే పరిమితం చేయడం గమనించాలని విమర్శించారు. తక్షణం ఛార్జ్ మెమోలను ఉపసంహరించుకోకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ వెంటనే నిర్వహించాలని కోరారు. మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అన్ని పోస్టులను అప్గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ సౌకర్యం, మెడికల్ బిల్స్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ దశలు వారి ఆందోళన పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చారని తెలిపారు. ఈ ఆందోళన పోరాట కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ హాజరై విజయవంతం చేయాలని, సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని డిసెంబర్ 30వ తేదీ రాష్ట్ర కేంద్రంలో జరిగే ధర్నాని విజయవంతం చేయాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి మాట్లాడుతూ జీపీఎస్‌ని బలవంతంగా అమలు చేస్తే యూటీఎఫ్‌గా ప్రతిఘటన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవి రమణ, నాయకులు పిఆర్.మునిరత్నం, ఎస్.రెహానా బేగం, కే.ప్రసన్న కుమార్, జిల్లా కోశాధికారి ఏ.కష్ణమూర్తి, కె.రెడ్డెప్పనాయుడు, ఎన్.మణిగండన్, డి.ఏకాంబరం, బి.ఈశ్వర్ మహేంద్ర, పీసీ బాబు, ఎస్పీ బాషా, ఎంవి రమణ, సాధన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు

పనులు చేస్తాం.. బిల్లుల మాటేంటి.?

- పెండింగ్ బిల్లులు చెల్లించాలని వైసిపి సర్పంచ్‌ల ధ్వజం
- సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీత

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు

పనులు చేయమంటారు.. ప్రజా అవసరాలు తీర్చమంటారు.. కాదనలేని పరిస్థితిలో చేతినుంచి పెట్టుకొని గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చేస్తున్నాం.. ఖాతాల్లో డబ్బులు లేక.. పెండింగ్ బిల్లులు చెల్లించక అవస్థలు పడుతున్నామని అధికార వైసిపి సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. సోమవారం గంగాధరనెల్లూరు మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి అనిత అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ పరమైన పనులు చేయమని అధికారులు ఒత్తితెస్తారని తీరా చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడం దారుణమని పెద్దకాల్వ సర్పంచ్ ఏకాంబరం ప్రశ్నించారు. పంచాయతీకి వచ్చే నిధుల్లో కొంత గ్రీన్ అంబాసిబర్ల వేతనాలకు, మిగిలిన మొత్తం తాగునీటి ట్యాంకులు పరిశుభ్రం చేయాలని అధికారులు చెప్తున్నారు, పెట్టిన ఖర్చులు చెల్లించరెందుకని వెజ్జుపల్లి సర్పంచ్ హరిప్రసాద్ నిలదీశారు. చిన్న వేపంజేరి ఎంపిటిసి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 11కెవి లైన్ సమస్య దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోలేదని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిందుమాలతి మాట్లాడుతూ అన్నిరకాల సౌకర్యాలతో అంగన్వాడీ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వెటర్నరీ డాక్టర్ నాగాంజనేయులు మాట్లాడుతూ పాడిఆవులకు అమ్మోరు సోకుతున్నాయని, అలాంటి పశువులను గుర్తించి వెంటనే వెటర్నరీ అధికారులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి హరిబాబు, బేబి, ఎపిఎం చిరంజీవి, ఏపివో శ్రీనివాసులు, ఎంఈవో గుణశేఖర్‌రెడ్డి, హౌసింగ్ ఎఈ దాము, వ్యవసాయ అధికారి వందన తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో బిల్లులపై నిలదీస్తున్న సర్పంచ్

దళిత శంఖారావాన్ని విజయవంతం చేద్దాం

టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఫీటర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

డిసెంబర్ 2వ తేదీ నిర్వహించనన్న దళిత శంఖారావాన్ని విజయవంతం చేయాలని టిడిపి ఎస్సీసెల్ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు ఫీటర్ పిలుపునిచ్చారు. శంఖారావం సన్నాహక సమావేశం సోమవారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో పీటర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సర కాలంలో వైసిపి ప్రభుత్వం అరాచక పరిపాలనలో ఎస్సీలపై జరిగిన దాడులపైన, ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలు, తప్పుడు కేసులు హత్యలు పైన, స్లబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం, ఎస్సీ కార్పొరేషన్ నిధులు రద్దుచేసి ఎస్సీ లను మోసం చేయడం పై సామాజిక ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఎస్సీ సమస్యలపై ఐక్య కార్యాచరణతో భారీ ఎత్తున వచ్చే నెల 2వ తేదీన చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్సీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. దళిత శంఖారావం సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'ఆడుదాం ఆంధ్రా' పోస్టర్లు ఆవిష్కరణ

నేటి నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా సంబరానికి సంబంధించిన మస్కట్ (లోగో) పోస్టర్లను సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడాసంబరాలకు సంబంధించిన పోటీలకు ఈనెల 27 సోమవారం నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. డిసెంబర్ 15వ తేదీ నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు ప్రారంభం అవుతాయన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ అంశాలలో డిసెంబర్ 15వ తేదీ నుంచి 2024 ఫిబ్రవరి 3వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనుటకు ఈనెల 27 నుంచి డిసెంబర్ 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన 15 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులు అందరూ అర్హులేనని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్లు సమీప గ్రామ వార్డు సచివాలయం వాలంటీర్ ద్వారా నమోదు చేసుకోవాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1902, ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బాలాజీ పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

జిల్లాలో కొనసాగనున్న వీక్షిత్ భారత్ సంకల్ప్‌యాత్ర

నేడు 8 పంచాయతీల్లో ప్రారంభం



గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న జెడ్‌పి సీఈవో ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా 8 పంచాయతీలలో నిర్వహించారు. సోమవారం నుండి 6 ప్రచార వాహనాలతో 60 రోజులు పాటు ఈ కార్యక్రమ నిర్వహణ జరిగేలా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ సంబంధింత జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడానికి వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యకార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లాస్థాయి నోడల్ అధికారిగా జెడ్పి సీఈఓ వ్యవహరిస్తుండగా ఆరు ప్రచార వాహనాలు జిల్లాకు కేటాయించగా 60రోజుల పాటు 694 పంచాయతీలలో ప్రచార కార్యక్రమ నిర్వహణ జరుగుతోంది. ఒక్కో వాహనం ప్రతిరోజు రెండు పంచాయతీల్లో డిజిటల్ స్క్రీన్‌లో వీడియోల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. పుంగనూరు నియోజక వర్గం పులిచెర్ల మండలం ఏళ్ళంకివారిపల్లిలో కార్యక్రమ నోడల్ అధికారి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

నేడు దుకాణాలకు సెలవు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: పట్టనంలోని దుకాణాలకు మంగళవారం సెలవు ప్రకటిస్తున్నట్లు మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. నెలలో ఆఖరి మంగళవారం కావడంతో సెలవు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా దుకాణదారులు సహకరించాలని కోరారు.

వాహనాల వేలం

ఎస్ఐ మోహన్‌కుమార్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ మోహన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప ట్టుబడిన కారు, ఆటోకు మంగళవారం వేలం పాట నిర్వహి స్తామన్నారు. వేలంపాట దారులు పాల్గొనాలని సూచించారు.

పూలే సంస్మరణ దినాన్ని ఘనంగా జరుపుకుందాం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మహాత్మా జ్యోతిరావు పూలే 133వ సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుందామని మండల బిసి సంఘం అధ్యక్షులు నటరాజన్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పలమనేరు టవర్‌క్లాక్ వద్ద జరగబోయే ఈ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి శివ, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, కార్యదర్శి వెంకటేష్, సలహాదారులు బాబు, బిసి నాయకులు నారాయణప్ప, సుబ్రమణ్యం గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నేత కోలుకోవాలని పూజలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: గంగాధరనెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ పొన్నా యుగంధర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు పచ్చికాపల్లం ద్రౌపదమ్మ ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, యతీశ్వర్‌రెడ్డి, సతీష్, ముని, మునిరత్నం, బెనర్జి, శేఖర్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన పూతలపట్టు ఇన్‌ఛార్జ్

ప్రజాశక్తి - బంగారుపాళ్యం: పూతలపట్టు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మురళిమోహన్ సోమవారం ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కాకినాడ రాజోలిలో మర్యాద పూర్వకంగా కలిశారు. యువగళం పాదయాత్ర పున:ప్రారంభం కావడంతో లోకేష్‌తో కలిని మురళిమోహన్ పాదయాత్ర చేశారు. పాదయాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

కోరిన వారందరికీ ఉపాధి

ప్రజాశక్తి-సోమల: కోరిన ప్రతి నిరుపేదకు ఉపాధి పనులు విరివిగా కల్పించడం జరుగుతుందని ఎపీవో దినకర్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని కందూరు గ్రామంలో సర్పంచ్ బాషామసూద్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపీవో ఉపాధి కూలీలకు, రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిఎ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పథకాలు వివరించేందుకే వికసిత్ సంకల్ప్‌యాత్ర

ప్రజాశక్తి-కార్వేటినగరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకే వికసిత్ సంకల్ప్‌యాత్ర చేపడుతున్నట్లు ఎంపిడివో మోహన్‌మురళి అన్నారు. మండలంలోని గోపిశెట్టిపల్లి, లక్ష్మీరాజపేట పంచాయతీలలో సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంకల్పయాత్ర రథంలో పథకాలకు సంబంధించిన విడియోల ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐ రవికుమార్ బదిలీ



ప్రజాశక్తి-చౌడేపల్లి: చౌడేపల్లి ఎస్ఐ రవికుమార్ మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎస్పి కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-సదుం: కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని నడిగడ్డ మల్లేశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు జరిగాయి. నిర్వాహకులు శివపార్వతుల కళ్యాణోత్సవం జరిపించారు. నాగభూషణరెడ్డి దంపతులు నందివాహన సేవ నిర్వహించారు.

కాటేరమ్మ విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామంలో సోమవారం కాటేరమ్మ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామస్తులు అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని వేపంజేరి లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ మేనేజరు వెంకటేష్‌రెడ్డి కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి: మురళి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పక్క రాష్ట్రాల్లో ఎస్టీ, ఎస్సీ జాబితాలో ఉన్న వడ్డెర కులాన్ని ఏపీలో కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలని టిడిపి వడ్డెర సాధికార సమితి కన్వీనర్ దేవల మురళి డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పక్ష నేతగా ఉన్న ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి వడ్డెరులకు ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. త్వరలో రాష్ట్ర మొత్తం తమ సమస్యలపై పర్యటించి గుంటూరు జిల్లాలో లక్ష మందితో వడ్డెరగర్జన నిర్వహిస్తామన్నారు.

'అంగన్వాడీ' అభివృద్ధి పనులకు నివేదకలు సిద్ధం చేయండి

- సర్వశిక్ష అభియాన్ పీవో వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అంగన్వాడీ కేంద్రాలను నాడు-నేడు పథకం ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం సంకల్పించిందని పనులకు సంబంధిం నివేధికలు సిద్ధం చేయాలని సర్వశిక్ష అభియాన్ పీవో వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో బంగారుపాళ్యం, తవణంపల్లి మండలాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు, ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పిల్లలను ఆకర్షించే విధంగా అంగన్వాడీల రూపురేకలు మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ సూచన మేరకు నివేదికలు వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ నాగశైలజ, సీడీపీవో వాణిశ్రీదేవి, ఎంఈవో నాగేశ్వరరావు, ఎంఈవో-2 రమేష్, సిబ్బంది జయశ్రీ, రెడ్డికళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ప్రజాశక్తి-రామకుప్పం: వైసిపి కార్యకర్త కుటుంబానికి నేతలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని 89పెద్దూరు పంచాయతీ ఆరిమానిపెంట గ్రామానికి చెందిన గోవిందప్ప సతీమణి గౌరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వైసిపి నేతలకు అక్కడకు చేరుకొని గౌరమ్మ మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎంపిపి సుబ్రమణ్యం, మండల కన్వీనర్ బాబురెడ్డి, చంద్రారెడ్డి, సర్పంచ్ మల్లిక, ఎంపిటిసి వెంకటరమణ, నాయకులు గోవిందప్ప, వెంకటేష్, జయరాం, శాంతమూర్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు వైసిపి నాయకులు సోమవారం రూ.11లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మండలంలోని బుట్టకండ్రిగ గ్రామానికి చెందిన యశ్విని ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా ప్రభుత్వ సాయం కింద రూ.3లక్షలు, కడపగుంట దళితవాడకు చెందిన శేఖర్, ఉషా దంపతులు ఎట్టేరి వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందగా వీరి కుటుంబానికి రూ.8లక్షలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సీడీసీఎంఎస్ వేల్కూరు బాబురెడ్డి, పెనుమూరు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిన్నమరెడ్డి, తహశీల్దార్ ఇన్బనాథన్, కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, నాయకులు గుణరెడ్డి, హరిబాబు, గోవిందరెడ్డి, బలరామిరెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించండి

-కలెక్టర్‌కు మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ వినతి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మొదలియార్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్ జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్‌కు వినవించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేవారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తూ నగరంలోని గంగినేని చెరువు వద్ద మరదు సోదరుల విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించడంతో పాటు కమ్యూనిటీ భవనాన్ని స్థలం మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి తిరుపతిలో కలసి స్థలం కేటాయించడానికి సిఫార్సు చేయాలని విజ్ఞప్తించారు. ఛైర్మన్ వెంట నాయకులు రాజశేఖర్, బాలాజి, సుందరం, నవీన్, జ్ఞాన జగదీష్, రాంగణేష్, అప్పు, ఉదయ్ తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ ఫైనాన్స్ లైసెన్సులు రద్దు చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి-నాయుడుపేట: ప్రైవేట్ ఫైనాన్స్ లైసెన్సులు రద్దు చేయాలని సిఐటియు నాయకులు కోరారు. తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్ జనరల్ బాడీ సమావేశం నాయుడుపేట వేదనపర్తి సుందర్ రామిరెడ్డి భవన్ సిఐటియు కార్యా లయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వి. రమణయ్య, తంజావూరు మురళి మాట్లాడుతూ ఆటో కార్మికులను నిలువు దోపిడీకి గురి చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ ల లైసెన్సులు వెంటనే రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో కార్మికులకు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీతో ఆటోలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వాహన మిత్ర లైసెన్స్ కలిగిన ఆటో డ్రైవర్ అందరికీ వర్తింపచేయాలని ప్రతి డ్రైవర్ కు రెండు సెంట్లు భూమి ఇచ్చి గట్టి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఆటో కార్మికులు ఆటో నడుపుతున్నప్పుడు బండి సంబంధించిన అన్ని పత్రాలు, కాకి చొక్కా వేసుకొని ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని, వారు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ ముకుంద, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే లక్ష్మయ్య, కార్యదర్శి జి రాజా, బి రమేష్, సభ్యులు బి వెంకటరమణ, కె చంద్ర, తదితర సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ కృష్ణవేణికి జాతీయ ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగాతిపతి డాక్టర్ వి కృష్ణవేణి కళా మిత్రమండలి, ఒంగోలు వారిచే జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందు కున్నారు. ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్ర ఈ అవార్డును అందించారు. తెలు గు సాహిత్యం, కళలు వంటి అంశాలపై వీరు చేస్తున్న కృషికి ఈ అవార్డును అందిస్తు న్నట్లు కళామిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు తెలిపారు. తెలుగు భాష అభివృద్ధికి కృష్ణవేణి మరింత కృషి చేయాలని కళామిత్ర మండలి ఈ అవార్డు ఇచ్చినట్లు కమిటీ ఛైర్మన్ తేళ్ళ అరుణ తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన అవార్డును స్వీకరించినందుకు శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె మహిదేవమ్మ కృష్ణవేణిని అభినందించారు. కళాశాల విద్యార్థినులకు తెలుగు భాషపై మక్కువ కలిగించే కార్యక్రమాలు మరెన్నో చేస్తానని కృష్ణవేణి తెలిపారు.

అటవీశాఖ భవనాలను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్ద గల ఫారెస్ట్ కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మించిన, ఆధునికరించిన సిసిఎఫ్ చాంబర్ ను, నూతన ఆర్చ్, జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారం భోత్సవం సందర్భంగా రాష్ట్ర పిసిసిఎఫ్ మధుసూదన్ రెడ్డి, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ సతీష్ రెడ్డి ఇతర అధికారులు మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నిర్మించిన, ఆధునీ కరించిన సిసిఎఫ్, డీఎఫ్ఓ కార్యాలయాలను మంత్రి ప్రారం భించారు. కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటా రు. ఈ కార్యక్రమంలో జడారెడ్డి భాస్కర్‌రెడ్డి, స్టేట్ సిల్వి కల్చరిస్ట్ యశోద భాయ్, శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల క్యూరేటర్ సి.సెల్వం, జిల్లా అటవీశాఖ అధికారు లు, రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

- న్యాయవాదులు నిరసన

ప్రజాశక్తి-పుంగనూరు: కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని పుంగనూరు న్యాయవాదులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం స్థానిక కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ నుంచి న్యావవాదులు విధులు బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు. గోకుల్ సర్కిల్‌లో ధర్నా చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గల్లా శివశంకర్ నాయుడు, విజయ్‌కుమార్, న్యాయవాదులు బాలాజికుమార్, వెంకటముని యాదవ్, వెంకటరామయ్యశెట్టి, ఆనంద్‌కుమార్, వినోద్‌కుమార్, బాబి, శ్రీనివాసులు, గురుమూర్తి పాల్గొన్నారు. టిడిపి బిసి నేత శ్రీకాంత్ వారికి మద్దతు తెలిపారు.

చినుకు పడితే చిత్తడే..!

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీ, మండల గ్రామీ ణ ప్రాంతాలలో కొద్దిపాటి వర్షానికే జనజీవనం స్తంభించేలా, నడవడానికి వీలు లేనంత విధంగా చిత్తడి చిత్తడిగా మారుతోంది. మండల గ్రామీణ ప్రాంతాల్లో సిద్ధవరం, పారువోలు, కుర్జా గుంట, పెట్లూరు గ్రామా లలో డ్రైనేజీలు అస్తవ్యస్తం కావడంతో వర్షపు నీరు ఎటు వెళ్లాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటు గ్రామీణ ప్రాంతంలోనూ మున్సిపాలిటీ పరిధిలోని అదే పరిస్థితి ఉన్నా ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చినా ఎంతమంది రాజకీయ నాయకులు మారినా వారి మనగడు కోసం ఎన్నికల ముందు వాగ్దానాలు ఇస్తూ గెలిచిన తర్వాత మరిచి పోతున్నారని వెంకటగిరి వాసులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మించి డ్రైనేజీలు నిర్మించకపోవడంతో ఎక్కడ వర్షపు నీరు అక్కడే నిలవడంతో డెంగీ, మలేరియా వ్యాపింపజేసే దోమలకు నిలయంగా మారుతున్నాయి. దోమలను నివారించడానికి శానిటేషన్ పనులు చేయకుండా వాటికి వస్తున్న నిధులను అధికారులు కాజేస్తున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిస్తే దోమల బారి నుండి ప్రజలను రక్షించవచ్చని పేర్కొంటున్నారు.

ప్రజాదరణ సంతృప్తినిస్తోంది: పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం ప్రాంతంలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమానికి వస్తున్న ప్రజాదరణ సంతృప్తిని కలిగిస్తోందని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అ న్నారు. సోమవారం మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీ శేషాచల నగర్, గంగాదేవి ఎస్టి కాలనీ, తుడా క్వార్టర్స్ లో ప్రజలు పెద్ద సంఖ్యలో ఆహ్వానం పలికి సమస్యలను నానికి తెలిపారు. శేషాచల నగర్ లో జయమ్మ ఏడాది క్రితం తన భర్త సుధాకర్ అనారోగ్యంతో మరణించాడని, పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎవరో పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో టిడిపి తిరుమల నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోవింద రాజులు, ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు రాధాకృష్ణ, కార్యదర్శి చెన్నరాయప్ప, టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టీడీపీ అధ్యక్షులు ఈశ్వరయ్య, అజిస్ భాష, మహేశ్వరి, అనసూయ, గల్లా సుధాకర్, కిషోర్, డిల్లిబాబు, గుణశేఖర్, యుగంధర్, గంటా వెంకటకృష్ణ, ప్రభాకర్, హరి, జ్యోతికృష్ణ, జనార్ధన్, రాంజీ, గంగాధరం, విజయ్, సూరి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల పరిశీలన

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ డి కోదండరామిరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామస్థాయి నుండి బూత్ లెవెల్ అధికారి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటి యజమానితో 18 సంవత్సరాలు నిండిన వారున్నారా లేరా, అడ్రసులో మార్పులు ఉంటే ఓటును వారి నివాస స్థలానికి మార్చడం, ఓటు ఉన్న వ్యక్తి లేకపోతే వారి వివరాలను కనుక్కొని తొలగించడం ఆ ప్రాంత ప్రజలను, వారు నివసిస్తున్న చుట్టుపక్కల వారిని విచారించి తగు చర్యలు చేపట్టాలని బూత్ లెవెల్ అధికారులకు, రాజకీయ పార్టీ నాయ కులకు తెలిపారు.

దోచుకు నోళ్లకు న్నంత

- ఉపాధి పనులపై అవినీతి ఆరోపణలు
- నేతల సిఫార్సుతో విరివిగా మస్టర్లు



ప్రజాశక్తి-గుడుపల్లి: జాబ్‌కార్డుకు వంద రోజుల పని కల్పించి నిరుపేదలను ఆదుకోవాలన్నదే ఉపాధి హామి పథకం ముఖ్య ఉద్దేశం. అడ్డదారులు ఎంచుకొన్న సిబ్బందికి అక్రమార్కులు తోడై అందినకాడికి దోచేస్తున్నారు. గుడుపల్లి మండలంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూలీలకు కల్పించే పనుల్లో 70శాతం వరకు మాత్రమే బిల్లులు చెల్లించి, మిగలా సొమ్మును నేతల సిఫార్సుతో మరొకరి పేరిట అదే వర్క్ ఐడితో బిల్లులు మంజూరవుతున్నట్లు సమాచారం. లబ్ధిదారులకు పని కల్పించకుండా పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిత్యం ఉపాధిహామీ కార్యాలయం చుట్టూ అక్రమా ర్కులు చేరి సిబ్బందికి కమీషన్ ఎరచూపి దోచేస్తున్నట్లు రైతులు మండిపడుతున్నారు. అవినీతి, అక్రమాలపై విమర్శల నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-వికోట: వికోట-పలమనే జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లికి చెందిన బాలాజి(26) కొబ్బరికాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వస్తుండగా దొడ్డిపల్లి సమీపంలో ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న కారు ఢీకొనింది. దీంతో బాలాజి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. వికోట సీఐ లింగప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీలంకలో పుత్తూరు డాక్టర్‌కు ప్రశంస

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: శ్రీలంకలో జరిగిన ఓపెన్ ఇంటర్నేషనల్,యూనివర్సిటీ ఆఫ్ కాంప్లిమెంటరీ మెడిసిన్ లో పుత్తూరు కు చెందిన డాక్టర్ ఇరుగు మునిరాజా (చిన్న) ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రోపతిని, ట్రెడిషనల్ మెడిసిన్ ఎలక్ట్రోపతిని 1865లో ప్రసిద్ధ ఇటాలియన్ శాస్త్రవేత్త కౌంట్ సీజర్ మాటీ కనుగొన్నారు. అతను వైద్య రంగానికి తనను తాను అంకితం చేసుకున్నాడన్నారు. హెర్బ్స్ నయం చేయలేని వ్యాధులకు నివారణలను ఆయన కనుగొన్నాడన్నారు. మనిషి ప్రకృతి ఉత్పత్తి అని, ప్రకృతి చట్టంపై ఆధారపడిన వైద్య శాస్త్రం మాత్రమే దాని సృష్టిని నిరోధిస్తుందని, రక్షిస్తుందని అతను నిరూపించాడన్నారు. 114 మొక్కలలోని ఔషధ గుణాలను వెలికితీసి 38 మందులను తయారు చేశా దని తెలిపారు. తరు వాత, అతను మరో 22 మందు లను జోడించి కాంప్లెక్సా-కాంప్లెక్సిస్-క్యూరాన్చర్ అంటే సంక్లి ష్టమైన వ్యాధిని సంక్లిష్ట ఔషధాల ద్వారా నయం చేస్తారని నిరూపించారని కొనియాడారు. ఎలక్ట్రోపతి భారతదేశంలో ఐదవ వైద్య విధానమని. దీని మందులు పూర్తిగా మూలికా ఆధారితమైనవని, (వైద్య మొక్కల నుండి వచ్చే స్పాజిరిక్ సారాంశం), ఇవి విషపూరితం కానివి, ఆల్కహాలిక్ లేనివి, ఎటువంటి దుష్ప్రభావాలూ లేని ప్రమాదకరం కాకుండా చాలా చౌకగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు.

మహిళలపై హింస నిరోధం చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి -రేణిగుంట : సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో మెలిగి అన్ని రంగాలలో అద్భుతంగా రాణిస్తున్నారని ప్రముఖ న్యాయవాది శ్రావణి స్పష్టం చేశారు. సోమవారం రేణిగుంట మండలంలోని కరకంబాడి రోడ్డు లోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళలపై హింస నిరోధంలో చట్టాల పాత్ర పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. చట్టాలు, హక్కులు, బాధ్యతల గూర్చి అడ్వకేట్ శ్రావణి విపులంగా విశదీకరించారు. సమాజంలో మహిళ వివక్షకు గురవుతోందని విన్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ ఆర్.మీరా తెలిపారు. అనంతరం ఇద్దరిని దుశ్శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద కుమార్ రెడ్డి,ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర,ఉమెన్ ఎంపవర్మెంట్, ఉమెన్ ప్రొటెక్షన్ జాతీయ సేవ విభాగం నిర్వాహకులు చంద్రకళ, గ్రీష్మ, యస్.చక్రిశ్రీధర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : డిజిటల్ ఆర్థిక లావాదేవీ లపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండా లని చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ శ్రీకాళహస్తి శాఖా బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ సూచించారు. తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం సహకార కేంద్ర బ్యాంకు నందు సోమవారం డిజిటల్ ఆర్థిక లావాదేవీలు, ఆర్థిక అక్షరాస్యతపై నాబార్డు సౌజన్యంతో కళాజాతా ద్వారా ఖాతాదారులకు అవగాహన కల్పించారు. మారుతున్న కాలానుగుణంగా డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను వివ రించారు. అనంతరం సహకార కేంద్ర బ్యాంకులో లభించే సహకార సమైక్య భారతి డిపాజిట్స్ స్కీం, జీరో బ్యాలెన్స్ అకౌంట్స్, పలు బీమా పథకాలపై కూడా అవగాహన కల్పించారు. బ్యాంకు ఛైర్మన్ మణి నాయుడు, సీఈవో చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'కు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి- బుచ్చి నాయుడు కండ్రిగ: గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే తొలిసారి జగనన్న ప్రభుత్వం అతి పెద్ద యూత్ ఫెస్టివల్ నిర్వహిస్తోంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా సంబరాలు జరపబోతోంది. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ ఆటల ద్వారా యువత ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన వాళ్లు పోటీ పడేలా తీర్చి దిద్దడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే 'ఆడుదాం ఆంధ్ర' లక్ష్యం. ఈ క్రీడలు డిసెంబర్ 15వ తేదీ మొదలై 50 రోజులపాటు కొనసాగనున్న ఈ క్రీడా సంబరాలకు మన రాష్ట్రానికి చెందిన 15 ఏళ్లు నిండిన యువతీ, యువకులు అందరూ అర్హులే. వెంటనే కింద ఇవ్వబడిన లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చును. హెచ్‌టిటిపి:// ఎఎడియుడిఎఎంఎఎన్‌డిఆర్‌ఎ.ఎపి.జివోవి.ఇన్‌లో పేర్లు నమోదు చేసుకోచ్చు.

IN THE COURT OF THE 1ST ADDL., JUNIOR CIVIL JUDGE:CHITTOOR
O.S.No. 485 of 2022
BETWEEN:
N. Ravi ......Plaintiff
And
N. Lalithamma and others .....Defendants

Suit Summons to the Defendant Nos. 5 & 8

To:
D.5) Kalyani, D/o Late T. Samivelu,
D.8) Bujji, D/o Late T. Samivelu,
Both are, residing at Karidivaripalli Village and Post, Bangarupalyam Mandal, Chittoor District.
Sir,
Please take notice that the case O.S. No. 485 / 2022 is posted 20-12-2023 for your appearance before the said Court. Hence you are hereby directed to appear before the said Court on 20-12-2023 at 10.30 A.M., without fail either in person or through an Advocate and to file your Written Statement otherwise the matter will be decided ex-parte.

(M. ANAND), B.Com., LL.B.,
(M.OMKARA VINOD), B.A., LL.B.,
ADVOCATES FOR PLAINTIFF
CHITTOOR.
Cell No. 9440360170, 7386330333

IN THE COURT OF THE 1ST ADDL., JUNIOR CIVIL JUDGE:CHITTOOR
O.S.No. 674 of 2022
BETWEEN:
A. Dhanamjaya .....Plaintiff
And
G. Vani .....Defendant

Suit Summons to the Defendant

To:
G. Vani, W/o V. Lokanatha Naidu,
C/o E. Chandraiah Boyadu,
residing at Vadde Colony/ B.C. Colony,
Maddipatlapalli Village,
M. Paipalli Post, Irala Mandal,
Chittoor District.
Sir,
Please take notice that the case O.S. No. 674 / 2022 is posted 22-12-2023 for your appearance before the said Court. Hence you are hereby directed to appear before the said Court on 22-12-2023 at 10.30 A.M., without fail either in person or through an Advocate and to file your Written Statement otherwise the matter will be decided ex-parte.

(M. ANAND), B.Com., LL.B.,
(M.OMKARA VINOD), B.A., LL.B.,
ADVOCATES FOR PLAINTIFF
CHITTOOR
Cell No. 9440360170, 7386330333

IN THE COURT OF THE 4th ADDL., JUNIOR CIVIL JUDGE : CHITTOOR
O.S.No. 473 of 2023
BETWEEN:
C. Pandari .....Plaintiff
And
M. Sivakumar and others .....Defendants

Suit Summons and I.A.Notice to the 1st Defendant-1st Respondent

To:
M. Siva Kumar, S/o M. Venkatesulu,
residing at Koosuru B.C. Colony Village,
Maddireedypalli Post, Yadamari Mandal,
Chittoor District.
Sir,
Please take notice that the case O.S. No. 473 / 2023 and I.A.No. 71/2023 in O.S.No.473/2023 are posted to 18-12-2023 for your appearance before the said Court. Hence you are hereby directed to appear before the said Court on 18-12-2023 at 10.30 A.M., without fail either in person or through an Advocate and to file your Counter and Written Statement otherwise the matter will be decided ex-parte.

(M. ANAND), B.Com., LL.B.,
(M.OMKARA VINOD), B.A., LL.B.,
ADVOCATES FOR PLAINTIFF
CHITTOOR.
Cell No. 9440360170, 7386330333